ఆపరేషన్ కగార్‌ను నిలిపేయాలని ర్యాలీ

అల్వాల్: ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపేసి శాంతియుత చర్చలు జరపాలని ప్రజాసంఘాల నేతలు అన్నారు. శుక్రవారం అమరుల బంధు మిత్రుల సంఘం రాష్ట్ర నాయకురాలు శాంత అధ్యక్షతన సుభాష్‌నగర్‌లోని అమరులస్తూపం వద్ద సంస్కరణసభ నిర్వహించారు. మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పద్మకుమారి, అంజమ్మ, భవాని, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

బోనాల నిర్వహణకు విరాళం

కుషాయిగూడ: కుషాయిగూడలోని పోచమ్మ ఆలయంలో 20న నిర్వహించే బోనాల ఉత్సవాల నిర్వహణ నిమిత్తం స్థానిక మారుతీ మిత్రమండలి ప్రతినిధులు రూ. 10 వేల విరాళంతో పాటు ఆలయానికి గడియారాన్ని అందజేశారు. మారుతి మిత్రమండలి ప్రతినిధులు హనుమంతు, మచ్చ బాబు, వేణుగోపాల్‌చారి, ఈశ్వర్, జనార్దన్, శివ, శ్రీనివాస్, రాజేష్, ఆంజనేయులు, సురేష్, అనిల్, రాకేష్ తదితరులున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్: సుభాష్‌నగర్ కాలనీలో డ్రైనేజీ కోసం రూ.31.50 లక్షలు మంజూరయ్యాయి. శుక్రవారం సుభాష్‌నగర్ కాలనీలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతురి రాజుగౌడ్, బాలరాజ్‌గౌడ్, పర్వతాలు, మధుసూదన్‌రెడ్డి, సురేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈఓ రవీందర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు మాట్లాడుతూ.. ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. 6న గరుడహోమం, 7న స్వామివారి కల్యాణోత్సవం, 8న సుదర్శనహోమం, 9న ఉత్సవాంత స్నపనం తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అర్చకులు తులసీరమణాచార్యులు, క్లర్క్ సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు శంకర్, గణేష్,ి వాకుమార్, శ్రీధర్, రవీందర్‌రెడ్డి, అనిత, పద్మావతి, సురేష్‌కుమార్, సంతోష్, రత్నాకర్, రవీందర్‌లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



కుషాయిగూడ: స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఈసీఐఎల్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో శుక్రవారం 'హరిత భారత్' కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఏజీఎం కృష్ణ విద్యార్థులకు సూచించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, డీన్ సంతోష్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పాతనేరస్తుడి రిమాండ్

మేడిపల్లి: ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవలే తమిళనాడులో జైలుశిక్ష ముగించుకుని నగరానికి రైలులో గురువారం రాగానే దొంగతనానికి యత్నించి పోలీసులకు దొరికిపోయాడు. బోడుప్పల్ శ్రీసాయిరాంనగర్ కాలనీలో నివాసం ఉండే శంకర్ అదేరోజు ఉదయం విజయవాడకు దైవదర్శనానికి వెళ్లాడు. విజయవాడ నుంచి తిరిగి అర్ధరాత్రి ఇంటికి వచ్చిన అతడికి బయటి తాళాలు పగులగొట్టి కనిపించాయి. అనుమానం వచ్చి డోర్ తీసుకుని లోపలికి వెళ్లి చూడగా.. ఓ గుర్తు తెలియని వ్యక్తిని గమనించాడు. వెంటనే మేడిపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని చోరీకి పాల్పడుతున్న రామకృష్ణను (38) అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

రామంతాపూర్‌లో నాకా బందీ

ఉప్పల్: ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నాకా బందీ నిర్వహించారు. సిటీ నుంచి శివారులోకి వస్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించారు. ఈ సందర్భంగా డీఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో కాల్పుల కలకలం లాంటి ఘటనలు చోటు చేసుకున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా నిషేధిత వస్తువుల రవాణా, మరణాయుధాల రవాణా తదితర నేరాలను అరికట్టేందుకు కమిషనర్ ఆదేశాల మేరకు నాకా బందీ నిర్వహించినట్లు తెలిపారు.



మహంకాళి ఆలయం వద్ద వివరాలు సేకరిస్తున్న డీసీపీ పద్మజ



ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి



బోనాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

బోనం వైభవం!

- బోనాల ఉత్సవాలపై పోలీస్ అధికారుల సమీక్షలు
- ప్రభుత్వ కార్యాలయాలు, పలు స్కూళ్లల్లో ఘనంగా ఉత్సవాలు

మల్కాజిగిరి: 20, 21న జరిగే బోనాల జాతర ప్రశాంతంగా నిర్వహించుకోవాలని డీసీపీ పద్మజ సూచించారు. శుక్రవారం మల్కాజిగిరిలోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణతో కలిసి సందర్శించి ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫలహారం బండ్ల ఊరేగింపు నిర్వాహకులు, దేవాలయ నిర్వాహకులు పోలీసు విభాగంతో పాటు అన్ని విభాగాలకు సహకరించాలన్నారు. ఈసారి స్వాగత వేదికలు, డీజేలకు అనుమతి లేదని ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేశారు. వాలంటీర్లను ఏర్పాటు చేసుకుని పోలీస్ విభాగానికి సహకరించాలన్నారు.



చర్లపల్లి ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ

ఆలయ కమిటీతో బోనాలపై సమీక్ష..

మేడిపల్లి: బోనాల సందర్భంగా మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి అధ్యక్షతన శుక్రవారం వివిధ ఆలయ కమిటీ చైర్మన్లతో ఆలయ కమిటీల ఆర్గనైజర్లతో పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ప్రజలు శాంతియుతంగా బోనాల పండుగను జరుపుకోవాలని సూచించారు. కాలనీల చైర్మన్లు, ఆలయ చైర్మన్లు, ఆర్గనైజర్లు ఎస్సైలు వీరబాబు, తిరుపతి, ఉదయభాస్కర్, యాకన్న పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై..

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని 25వ డివిజన్ వెస్ట్ క్రాంతి కాలనీ పోచమ్మ ఆలయ బోనాలకు ఏర్పాట్లను శుక్రవారం మాజీ కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి సమీక్షించారు. పెయింటింగ్, కలర్స్, పూల అలంకరణ, రంగుల విద్యుత్ దీపాలు తదితర వాటిని ఆయన సొంత నిధులను వెచ్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు.

కుషాయిగూడ: చర్లపల్లిలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కూల్ కరస్పాండెంట్ గడ్డం యాదగిరి, ఎస్సై శేఖర్, విద్యార్థి సంఘం నేత సత్యప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

సర్కిల్ కార్యాలయంలో..

కాప్రా: గ్రేటర్ హైదరాబాద్ కాప్రా సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అధికారులు, సిబ్బంది అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





కాప్రా సర్కిల్ కార్యాలయంలో..

ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి స్థలం కేటాయించాలి

సాక్షి,మేడ్చల్ జిల్లా: ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన 'దిశ' సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 100 పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి టెండర్లు పిలిచినప్పటికీ, స్థలం లేక ఆగిపోయిందన్నారు. వెంటనే స్థలం కేటాయించాలని కోరారు. కాప్రా తహసీల్దార్‌పై కబ్జాదారుల అరాచకాన్ని ఆయన ఖండించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే వారికి రక్షణ కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. డబుల్ బెడ్రూమ్ కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని ఎమ్మెల్యే విన్నవించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

వివాదాస్పద స్థలంలో అధికారుల సర్వే!



నాచారం అన్నపూర్ణకాలనీలో..

మల్లాపూర్: నాచారం అన్నపూర్ణ కాలనీలో బఫర్ జోన్ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని పలువురు స్థానికులు ఉప్పల్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వివాదాస్పద స్థలంలో నిర్మాణాలు చేపడుతుండటంతో పనులను నిలిపేశారు. వివాదాస్పదమైన స్థలంలో శుక్రవారం ఉప్పల్ రెవెన్యూ, నాచారం ఐలా, కాప్రా టౌన్‌ప్లానింగ్ 3 విభాగాలకు చెందిన అధికారులు సర్వే చేపట్టారు. స్థానికంగా ఉండే కాలనీవాసులను కూడా అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే భూమికి సంబంధించిన సమగ్ర సర్వే రిపోర్టును అధికారులకు అందజేస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ సునీల్, సర్వేయర్ వెంకన్న, ఆర్‌ఐ వీరేంద్రసాయి, ఐలా ఏఈ భరత్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ డీసీపీ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



అల్వాల్: విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు. భూదేవినగర్ సబ్‌స్టేషన్ 11కేవీ శాస్త్రినగర్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ మారుతీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆంజనేయ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఉప్పల్: హబ్సిగూడ ఐఐసిటీ 11కేవీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గణేష్ తెలిపారు. 11 కేవీ ఎన్‌జీఆర్‌ఐ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మల్కాజిగిరి: మౌలాలి సబ్‌స్టేషన్ 11 కేవీ గాయత్రీనగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.

వసంతపురి సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ బీజేఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11 కేవీ సాయిరాం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గోపాల్ తెలిపారు.

మేడిపల్లి: 11కేవీ పీర్జాదిగూడ ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 పర్వతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. వినియోగదారులు సహకరించాలని ఏఈ సత్యనారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

- 11కేవీ ఆర్టీసీడిపో కాలనీ ఫీడర్ పరిధిలో పీయంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11కేవీ పర్వతాపూర్ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.
- 11కేవీ ఉప్పల్‌హిల్స్ ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ కారణంగా 33/11 కేవీ పర్వతాపూర్ సబ్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల మధ్యాహ్నం 12.00 గంటల వరకు కరెంట్ నిలివేయబడుతుంది.
- 11కేవీ చెన్నారెడ్డి తోట ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పర్వతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. వినియోగదాలు సహకరించాలని ఏఈ సత్యనారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.
- 11కేవీ సత్యనారాయణపురం ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11కేవీ పర్వతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 4.00 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.
- 11కేవీ పర్వతాపూర్ ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11కేవీ పర్వతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 4.00 గంటల నుంచి 5.00 గంటల వరకు కరెంటు నిలిపి వేయబడుతుంది.

కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

బోడుప్పల్: దేవేందర్‌నగర్ కాలనీ ఫేస్- 2 అధ్యక్షుడిగా భూషి భగవంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనను మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దానగల్ల యాదగిరి అభినందించారు. ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

కమ్యూనిటీహాల్ నిర్మాణానికి సహకరించాలని వినతి



ఎంపీ ఈటలతో మాట్లాడుతున్న కాలనీవాసులు

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని వీరసావర్కర్‌నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిశారు. కమ్యూనిటీహాల్ షెడ్డు నిర్మాణానికి ఎంపీ నిధులతో నిర్మించాలని కోరారు. సావర్కర్‌నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రమేష్, శ్రవణ్‌కుమార్, లక్ష్మారెడ్డి, నగేష్, వీరప్రతాప్, బీజేపీ నేతలు చంద్రమౌళి, గోపి, నవీన్‌గౌడ్ తదితరులున్నారు.

కల్తీపాల తయారీ స్థావరంపై పోలీసుల దాడి

నిర్వాహకుడి అరెస్ట్, సామగ్రి స్వాధీనం



మేడిపల్లి: అక్రమంగా కల్తీపాలు తయారు చేస్తున్న స్థావరంపై మల్కాజిగిరి జోన్ ఎస్వోటీ పోలీసులు దాడిచేసి నిర్వాహకుడితో పాటు కల్తీపాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ మున్సిపల్ పరిధి పర్వతాపూర్ సాయిమహదేవ్ కాలనీలో నివాసం ఉంటున్న మురళీకృష్ణారెడ్డి తన ఇంట్లో గత కొంతకాలంగా అక్రమంగా కల్తీపాలను తయారుచేసి పరిసర ప్రాంతాల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్వోటీ పోలీసులు శుక్రవారం స్థావరంపై దాడి చేశారు. పోలీసుల దాడిలో నిర్వాకుడిని అదుపులోకి తీసుకుని కల్తీపాలు తయారీకి ఉపయోగించే 1.1 లీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్, 110 లీటర్ల కల్తీపాలు, 19 గ్యాన్స్కిమ్డ్ మిల్క్ పౌడర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కష్టంతో కాదు.. ఇష్టంతో పనిచేస్తున్నా!

శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్



స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుతో సుదర్శన్



కేంద్రమంత్రి ఖట్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న జీహెచ్‌ఎంసీ అధికారుల బృందం

కాప్రా: ఉద్యోగ రీత్య ప్రభుత్వం, ఉన్నతాధికారులు అప్పగించిన బాధ్యతను కష్టంతో కాకుండా ఇష్టంతో నిర్వహిస్తున్నానని కాప్రా సర్కిల్ శానిటరీ సూపర్ వైజర్ సదుర్శన్ తెలిపారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్-2024 ర్యాంకింగ్‌లో హైదరాబాద్ ఆరోస్థానంలో నిలిచి సెవెన్ స్టార్ హోదాను దక్కించుకుంది. ఈ అవార్డును న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బృందంలో కాప్రా శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సాక్షితో ఆయన అనుభావాలను పంచుకున్నారు.

కాప్రా కన్నతల్లి లాంటిది..

కాప్రా సర్కిల్ తనకు కన్నతల్లి లాంటిదని, ఈ సర్కిల్‌లో విధులు నిర్వహిస్తుండగానే ఢిల్లీలో ప్రతిష్టాత్మక అవార్డు అందుకునే బృందంలో ఉండటం సంతోషంగా ఉందని శానిటరీ సూపర్‌వైజర్ పేర్కొన్నారు. ఏడాది పాటు ఖైరతాబాద్, మెహిదీపట్నం సర్కిళ్లలో విధులు నిర్వహించి తిరిగి 2013లో కాప్రా సర్కిల్‌కు వచ్చారు. 2013 నుంచి 2016 వరకు కాప్రా శానిటరీ సూపర్ వైజర్‌గా పని చేశారు.

- సాధారణ బదిలీల్లో భాగంగా 2016లో ఉప్పల్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు. అక్కడ 2024 వరకు పని చేశారు. 2024 జూన్‌లో తిరిగి మళ్లీ కాప్రా సర్కిల్‌కు వచ్చారు. ప్రస్తుతం ఏడాదికి పైగా కాప్రా సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ తన ఉద్యోగ సర్వీస్‌లో ఈ ప్రాంతంలో మొత్తం 26 ఏళ్ల పాటు సేవలు అందిస్తున్నారు. ఇక మరో ఏడాదిలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఉన్నతాధికారులు అప్పగించిన బాధ్యతలు ఇష్టంగా నిర్వహిస్తూ ప్రభుత్వం తరపున బాధ్యతగా ప్రజలకు సేవ చేయడం సంతృప్తినిస్తుందని తెలిపారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



విద్యార్థులతో ఆర్మీ ఆఫీసర్ లక్ష్మణ్ గణేష్

మేడిపల్లి: విద్యార్థులు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆర్మీ ఆఫీసర్ లక్ష్మణ్ గణేష్ అన్నారు. శుక్రవారం రవీంద్రభారతి స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్‌లో ఇన్‌వేస్టరీ సెర్మనీ ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గణేష్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నాయకులుగా ఎంపికైన విద్యార్థులకు పతకాలను అందజేసి, విద్యార్థి నాయకులతో ప్రతిజ్ఞ చేయించి అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే వేదికలపై మాట్లాడటం అలవర్చుకోవాలన్నారు. దీనిద్వారా నలుగురిలో అనర్గళంగా జనాల్లో మాట్లాడగల్గుతారని తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వాణిప్రియ మాట్లాడుతూ.. నాయకులకు నిజాయితీతో పాటు చదువు, క్రమశిక్షణ, ఓర్పు అవసరమని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కుషాయిగూడ: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి సూచించారు. రాచకొండ సీపీ ఆదేశాల మేరకు శుక్రవారం హెచ్‌బీకాలనీ ఫేజ్-2 రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పంథాలతో మోసాలకు పాల్పడుతున్నారని వారి భారినపడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కాలనీల్లో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని నేరాలను నియంత్రించుకోవాలన్నారు. ఎస్సై సతీష్, కాలనీ సంక్షేమ సంఘం వెంకటాచారి, మోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి

6 నెలలుగా బస్‌షెల్టర్‌లో తిష్ట!



నాగార్జుననగర్‌కాలనీ బస్‌స్టాప్‌లో..

కుషాయిగూడ: ఓ గుర్తు తెలియని వ్యక్తి గత ఆరు నెలలుగా నాగార్జుననగర్ కాలనీ బస్ స్టాప్‌లో నివాసం ఉంటున్నాడు. పగలంతా అక్కడక్కడే తిరుగుతూ రాత్రి సమయంలో ఇళ్లు, షాపులపైకి రాళ్లు విసురుతున్నాడని స్థానికులు చెబుతున్నారు. ఒంటరిగా బస్‌షెల్టర్ వైపుగా వెళ్లాలంటే మహిళలు, పిల్లలు భయపడుతున్నారని అంటున్నారు. అతడి పరిస్థితిని చూస్తే మతిస్థిమితం లేని వ్యక్తిగా అనిపించడం లేదంటున్నారు. ఈ విషయంపై కాప్రా సర్కిల్ కార్యాలయం, ప్రాజెక్టు అధికారి దామోదర్‌రెడ్డికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోయారు. సదరు వ్యక్తిని హోమ్‌కు తరలించాలని కోరుతున్నారు.

దంచి కొట్టిన వాన!

లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం



నాచారం భవానీనగర్‌లో..

మల్లాపూర్: మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి మల్లాపూర్, నాచారంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో నాచారం భవానీనగర్ నాలా వద్ద వరదనీటి ఉధృతితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మల్లాపూర్ భవానీనగర్, న్యూ భవానీనగర్, గ్రీన్‌హిల్స్ కాలనీ వరదనీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. నాచారం అంబేడ్కర్ విగ్రహం వద్ద నూతనంగా నిర్మించిన బిడ్జి వద్ద వరద నీరు సాఫీగా వెళ్లేందుకు వరద నీటిలోకి స్థానిక బీజేపీ నేత మోహన్‌రెడ్డి దిగి వరద నీరు సాఫీగా వెళ్లేలా చేశారు. వరదనీటిలో చిక్కుకున్న ఆటోలోని ప్రయాణికురాలిని స్థానికులు కాపాడారు. స్కూల్ విడిచిపెట్టే సమయం కావడంతో ఒక్కసారిగా వర్షానికి వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

మల్కాజిగిరి: మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లలో ఆకస్మిక వర్షానికి పలు కాలనీలు జలమయమయ్యాయి. కాలనీల్లో పర్యటించిన కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పీఏ గంగాధర్‌తో మాట్లాడితే గాని సిబ్బంది అధికారులు రాలేదని విమర్శించారు. చిన్నపాటి వర్షానికే ఈ పరిస్థితి ఉంటే భారీవర్షం వస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. హైడ్రా మాన్‌సూన్ సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉండాలని సూచించామన్నారు. ఎస్పీనగర్‌లోని ఇటీవల వేసిన పైపులైన్ సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. జీహెచ్‌ఎంసీ ఏఈ నవీన్, డీఐ రమేష్, హైడ్రా సీఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



హైడ్రా సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్